4. కణం, కణజాలం

కణాంగాలు

కేంద్రకం

1. కణాంగాలన్నింటిలో ముఖ్యమైంది?

జ. కేంద్రకం

2. కేంద్రకం చుట్టూ నిర్మితమైన త్వచాన్నేమంటారు?

జ. కేంద్రక త్వచం

3. కేంద్రక త్వచం ఎన్ని పొరలతో నిర్మితమైంది?

జ. రెండు

4. కేంద్రకంలో సన్నని పొరలతో నిర్మితమైన నిర్మాణాలను ఏమంటారు?

జ. క్రొమాటిన్

5. క్రొమాటిన్ వేటితో నిర్మితమైంది?

జ. DNA, ప్రొటీన్

6. ప్రొటీన్ నిర్మాణానికి కావలసిన సమాచారం, కణంలోని అన్ని కీలక క్రియలను నియంత్రించే సమాచారాన్ని కలిగి ఉండేది?

జ. DNA జన్యుపదార్థం

7. DNA జన్యుపదార్థంలో ఉండే చిన్న, ప్రత్యేకమైన యూనిట్‌లు లేదా ప్రమాణాలు?

జ. జన్యువులు

8. కేంద్రకంలోని చిన్న అంశం?

జ. కేంద్రకాంశం

9. కణ విభజన సమయంలో క్రొమాటిన్ దేనిగా మారుతుంది?

జ. క్రోమోజోములుగా

10. కేంద్రకంలో జన్యుపదార్థం ఏ రూపంలో ఉంటుంది?

జ. DNA, RNA

11. కేంద్రకంలో ఉండే క్రొమాటిన్ పదార్థం, కేంద్రకాంశాలు అన్ని కలిపి ఏమంటారు?

జ. కేంద్రక రసం

మైటోకాండ్రియా

12. మైటోకాండ్రియాను మొదట బయోప్లాస్టుగా వర్గీకరించిందెవరు?

జ. ఆల్ట్‌మన్

13. మైటోకాండ్రియా అని పేరుపెట్టిందెవరు?

జ. బెండా

14. మైటోకాండ్రియా లోపలి ద్రవపదార్థ అంతర్భాగాన్ని ఏమంటారు?

జ. మాత్రిక

15. మైటోకాండ్రియా త్వచం లోపలి ముడుతలను ఏమంటారు?

జ. క్రిస్టీ

16. కణశక్తాగారాలు లేదా Power Houses of the cell అని వేటినంటారు?

జ. మైటోకాండ్రియా

17. కణానికి కావలసిన శక్తి ఎక్కడ ఉత్పన్నమవుతుంది?

జ. మైటోకాండ్రియా

లైసోసోములు

18. లైసోసోములను కనుగొన్న శాస్త్రవేత్త ?

జ. క్రిస్టియన్ డెడూవె

19. జల విశ్లేష కణ ఎంజైములు అని వేటినంటారు?

జ. లైసోసోములు

20. వ్యాధి పరిస్థితుల్లో కణ వినాశనానికి దారితీసే కణాంగాలు?

జ. లైసోసోములు

21. స్వయం విచ్ఛిత్తి సంచులు అని వేటినంటారు?

జ. లైసోసోములు

రైబోసోమ్‌లు

22. రైబోసోములు వేటితో ఏర్పడతాయి?

జ. RNA, ప్రొటీన్లు

23. గుంపులుగా ఉన్న రైబోసోములను ఏమంటారు?

జ. పాలిసోములు

24. రైబోసోముల ఉపయోగం?

జ. ప్రొటీన్ల సంశ్లేషణ

అంతర్జీవ ద్రవ్యజాలం

25. కణంలో అమరి ఉండే నాళం వంటి నిర్మాణాలను ఏమంటారు?

జ. అంతర్జీవ ద్రవ్యజాలం

26. అంతర్జీవ ద్రవ్యజాలం నాళాల మధ్య ఉన్న స్థలాన్ని ఏమంటారు?

జ. ల్యూమన్ కుహరం

27. గరుకు అంతర్జీవ ద్రవ్యజాలానికి అంటుకొని ఉండే కణాంగాలు?

జ. రైబోజోములు

28. గరుకు అంతర్జీవ ద్రవ్యజాలం ఏ పదార్థాల సంశ్లేషణలో తోడ్పడుతుంది?

జ. ప్రొటీన్ల సంశ్లేషణలో

29. నునుపు అంతర్జీవ ద్రవ్యజాలం విధి?

జ. లిపిడ్‌ల సంశ్లేషణం

30. ల్యూమన్ చుట్టూ ఉండే త్వచాల సంఖ్య?

జ. 1

గాల్జి సంక్లిష్టం

31. ప్రొటీన్‌లను స్రవించడంలో తోడ్పడేది?

జ. గాల్జి సంక్లిష్టం

32. గాల్జి సంక్లిష్ట మధ్య కుహరం చుట్టూ ఉన్న త్వచాల సంఖ్య

జ. 1

కణద్రవ్య పంజరం (సైటోస్కెలిటన్)

33. కణానికి యాంత్రిక బలాన్ని చేకూర్చి కణ కదలికలో పాల్గొనే కణాంగం?

జ. కణద్రవ్య పంజరం

34. కొన్ని నిజ కేంద్రక కణాలకున్న కేశాల వంటి నిర్మాణాలను ఏమంటారు?

జ. సీలియా (లేదా) శైలికలు

35. ఒకే త్వచం కలిగిన కణాంగాలు?

జ. లైసోజోమ్స్,అంతర్జీవ ద్రవ్యజాలం, గాల్జి సంక్లిష్టం

36. రెండు త్వచాలు కలిగిన కణాంగాలు ?

జ. కేంద్రకం, మైటోకాండ్రియా, హరితరేణువు

37. త్వచ రహిత కణాంగం ?

జ. రైబోసోమ్